


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 24- 04 - 2025

4 పేజీలు




## డీఎస్పీ శ్రీ వేదకు ప్రశంసా పత్రం అందజేత



భీమవరం, ఏప్రిల్ 23, మనం బ్యూరో::నర్సాపురం సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ ఏ ఎన్ అస్మి బుధవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. నర్సాపురం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశంఎస్ పి అస్మి నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రకాల నేరాలు అరికట్టడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నరసాపురం డిఎస్పి శ్రీ వేద కు ప్రశంస పత్రాన్ని ఎస్ పి ఏ ఎన్ అస్మి చేతుల మీదుగా అందజేశారు.

## ఉగ్రవాద దాడిలో మృతులకు
## సంతాపంగా జనసేన పార్టీ జెండా అవనతం

### పార్టీ పిలుపు మేరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన మంత్రి దుర్గేష్

### మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన



నిడదవోలు ఏప్రిల్ 23 మనం న్యూస్ జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రవాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా నిడదవోలు జనసేన కార్యాలయం వద్ద పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పార్టీ జెండా అవనతం (హాఫ్-మాస్ట్-సగం కిందకు దించడం) చేశారు. జనసేన పార్టీ తరపున మృతులకు సంతాపం తెలిపారు.

అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అమానవీయమని, ఎంతమాత్రం సహించరాదని అన్నారు. కశ్మీర్ అందాలను చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై టెర్రరిస్టులు క్రూరమైన దాడికి పాల్పడం కలచివేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పిలుపు మేరకు నిడదవోలు పట్టణంలోని ఓ కూడలిలో మంత్రి దుర్గేష్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో గుండె పగిలిన బాధిత కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## అర్హులైన ప్రతీ గిరిజనుడికి స్వంత ఇల్లు మంజూరు చేస్తాం

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్



బుట్టాయిగూడెం ఏప్రిల్ 23 మనం న్యూస్ అర్హులైన ప్రతీ గిరిజనుడికి స్వంత ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. బుట్టాయిగూడెం మండలం పులిరాముడుగూడెంలో పిఎం జన్మజాతి ఆదివాసీ న్యాయ మహా అధ్యయన్ (జన్మహా) కేంద్ర పథకం కింద ఇంటి నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారు బి. మాధవి ని కలిసి ఇంటి నిర్మాణ పనులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పిఎం (జన్మహా) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిరుపేదలైన గిరిజనలకు 340 గజాలలో 3. 39 లక్షల రూపాయలతో ఇళ్లను నిర్మిస్తున్నదన్నారు. బుట్టాయిగూడెం మండలానికి 410 ఇల్లు మంజూరయ్యాయని, వాటిని జూన్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అర్హులైన ప్రతీ గిరిజనుడికి స్వంత ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల వద్దకు వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజ్ స్, తదితర సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు మంత్రికి తెలియజేయగా, త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిని మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ





నిడదవోలు ఏప్రిల్ 23 మనం న్యూస్ మంగళవారం కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రముఖలు దాడిలో 28 మంది టూరిస్టులు మృతి చెందడం నిరసిస్తూ జనసేన బిజెపి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ మంత్రి దుర్గేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉగ్రదాడిని పార్టీలకతీతంగా ప్రజలందరూ ఖండించాల్సిందేనని ఇటువంటివి మరలా పునరావృతం కాకుండా కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో అతి కఠినమైన చర్యలు తీసుకుంటుందని దుర్గేష్ అన్నారు. స్థానిక పాట మీద సెంటర్ నుండి గణపతి సెంటర్ వరకు కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోర్త సాయికుమార్, పట్టణ అధ్యక్షులు మోర్త ప్రమోద్ కుమార్, బండి సత్యనారాయణ, జనసేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, జనసేన నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పంటలు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయి మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తాం





### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్

ఏలూరు/ బుట్టాయిగూడెం, ఏప్రిల్, 23 మనం బ్యూరో గిరిజన ప్రాంతాలలో పండే పంటలు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయి మార్కెట్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. బుట్టాయిగూడెంమండలం పులిరాముడుగూడెంలోని గిరిజన వెదురు హస్తకళల, శిక్షణా, తయారీప్రదర్శన కేంద్రాన్ని మంత్రి బుధవారం ప్రారంభించారు. . ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయని, సారవంతమైన భూములున్నాయన్నారు. గిరిజన ప్రాంతాలలో పండే పంటలు, ఇతర ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లేని కారణంగా గిరిజనులు ఎంతో నష్టపోతున్నారన్నాని, ఈ పరిస్థితిని మార్చి గిరిజన ప్రాంతాలలోని ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా గిరిజన సహకార సొసైటీ ని మరింత బలోపేతం చేస్తామన్నారు. వెదురు తో చేసిన కళాకృతులు ఎంతో ఆకర్షనీయంగా ఉన్నాయని, వీటికి ఆన్లైన్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ సౌకర్యల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా వెదురుతో చేసిన కళాకృతులను మంత్రి చాలా ఆసక్తిగా తిలకించి, వాటి వివరాలను గిరిజన మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, స్థానిక నాయకులూ కుటికలపూడి గోవిందరావు, జి. సువర్ణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.



## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ
## ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్.





జగ్గంపేట ఏప్రిల్ 23: మనంన్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట. స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించడం జరిగిందని అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నమని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్ కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని 349 మంది ఈ కోచింగ్ సెంటర్ కి హాజరై ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్ కు రాష్ట్రంలోనే బెస్ట్ ఫేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టి ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్సీ కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నెహ్రూ. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్ గా తీసుకుని ఆరుసార్లు స్కూల్ కి వెళ్ళానని ఈరోజు 100% టెన్త్ క్లాస్ లో పాస్ అయ్యారని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెహల్గావ్ లో ఉగ్రదాడిని ఖండిస్తూ
## జనసేన పార్టీకేంద్ర కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తదితర నేతలు



విజయవాడ ఏప్రిల్ 23 మనం న్యూస్ జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గావులో ఉగ్రదాడిలో అమరులైన వారికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు . జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ఎమ్మెల్సీ హరిప్రసాద్ లతో కలిసి జనసేన నేతలు కార్యకర్తలు, పెద్ద కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. బిఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి , ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ , క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు , కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ , గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబళ్లపలి రమాదేవి , మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ , తిరువూరు జనసేన పార్టీ ఇంచార్జ్ మనుబోలు శ్రీనివాస్ , విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మిశెట్టి వాసు , ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ , విజయవాడ నగర కార్పొరేటర్ మహదేవు అప్పాజీ , ఉమ్మడిశెట్టి బహుదూర్ , ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనం

గురువారం 24 - 04 - 2025

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బేత్తనీ స్కూల్




కాట్రేనికోన ఏప్రిల్ 23 మనం న్యూస్ : బుధవారం విడుదల అయిన పదవ తరగతి పరిక్షా ఫలితాలలో మండల పరిధిలో ని ఉప్పూడి బేత్తనీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి తెలిపారు మట్టపర్తి లక్ష్మి 580 మార్కులు తో స్కూల్ నందు ప్రధమ స్థానం, కొప్పాడి జ్యోతి 576 మార్కులు తో ద్వితీయ స్థానం, పోలిశెట్టి ప్రణతి 573 మార్కులు తో త్రుతీయ స్థానం లోను నిలిచారు. మంచి మార్కులు తో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరిని స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి, లోకల్ మేనేజర్ సిస్టర్ డెసి మాసి అభినందించారు.

## నాలుగో వార్డ్ జర్నలిస్ట్ కాలనీలో 100 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

### లో వోల్టేజీ సమస్య తీర్చిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు, ఏప్రిల్ 23,మనం ప్రతినిధి : పాలకొల్లు పట్టణ నాలుగో వార్డ్ జర్నలిస్ట్ కాలనీలో మంత్రి రామానాయుడు మంజూరు చేసిన 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. దీర్ఘకాలికంగా ఈ ప్రాంత ఇళ్ల వాసులు విద్యుత్ బాధలు అనుభవిస్తున్నారు. ప్రధానంగా లో వోల్టేజ్ సమస్య వేధిస్తుంది. తమ సమస్యను తీర్చమని గత ప్రభుత్వంలో నాయకులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యను మంత్రి రామానాయుడు దృష్టికి కాలనీ వాసులు తీసుకువెళ్లారు. ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. దీంతో ఈ కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. టిడిపి వార్డు అధ్యక్షుడు ధనాన్ని శ్రీరామమూర్తి, విన్నకోట వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యుత్ పాలకొల్లు ఏడీఈ రామకృష్ణ, ఏ ఈ సబ్జీ, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, కర్నెన గౌరు నాయుడు, జగురోతు రాంబాబు, బోనం చినబాబు, తుల రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, కామిశెట్టి జయరాం, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, కొమ్ముల మురళీకృష్ణ, మానాపురం సత్యనారాయణ,పోకల రవి, పొట్నూరి శ్రీనివాస్, ధనాన్ని సూర్య ప్రకాష్ చిన్నిమిల్లి గణపతి ,శిడగం సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం





ముదినేపల్లి ఏప్రిల్ 23 మనం ప్రతినిధి పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. మండలంలోని సహాయమాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ముక్కు జాహ్నవి 600 మార్కులకు గాను 590 మార్కులు, ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి 590 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని 588 మార్కులతో ద్వితీయ స్థానం , ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యరు స్కూలు విద్యార్థిని యర్రంశెట్టి సాయి ప్రవని 587 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచారు. ముదినేపల్లి జడ్పీ స్కూల్లో 59శాతం , పెదపాలపర్రు 67శాతం , గురజ 70శాతం , అల్లూరు 41శాతం , చిగురుకోట 60శాతం , వడాలి 67 శాతం , ప్రైవేటు పాఠశాలల్లో ఇండోసాక్సన్ 88శాతం , సహయమాత 98శాతం, ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యేరు 93శాతం , లిటిల్ ఫ్లవర్ స్కూలు 99 శాతం , ఎ లిటిల్ ఫ్లవర్ ద లీడర్ పెనుమల్లి బ్రాంచ్ 97శాతం , గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ నరేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా అంకాలమ్మ వారి జాతర మహోత్సవం



పాలకొల్లు, ఏప్రిల్ 23, మనం ప్రతినిధి:మండలంలోని చింతపర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారు గత నెల 26వ తేదీన సొంత గుడి అనగా మెట్టినిల్లు నుంచి నడివీధికి అనగా పుట్టినిల్లుకి చేర్చారు. అక్కడ పందిరి గుడిసె వేసి అందులో ఘటాల రూపంలో ఉన్న అమ్మవారిని ఉంచారు. మంగళవారం రాత్రి అంతా మరియు బుధవారం సాయంత్రం వరకు జాతర మహోత్సవం ప్రక్రియ నిర్వహించారు. 23వ తేదీ బుధవారం సాయంత్రం అమ్మవారిని తిరిగి సొంత గుడికి అనగా మెట్టింటికి తీసుకెళ్లడం జరుగుతుంది. 24వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అన్న సమారాధన నిర్వహించనున్నారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన అంకాలమ్మ అమ్మవారిని గ్రామస్తులంతా అధిక సంఖ్యలో దర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.


## అమలాపురం మాస్టర్ ప్లాన్ తయారు అయ్యింది

### కాకినాడ, రాజమహేంద్రవరం లా అమలాపురం అభివృద్ధి చెందాలి

### అపోహలు వద్దు...

### అవసరం మేరకే రోడ్లు డెవలప్మెంట్...

### శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు.



అమలాపురం ఏప్రిల్ 23 మనం ప్రతినిధి మాస్టర్ ప్లాన్ తో పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. కొందరు తమ స్వార్థం కోసం కోర్టు లను ఆశ్రయించినట్లు చెబుతున్నారని ఈ చర్యలు ఖండించాలన్నారు. 2050 జనాభా ప్రాతిపదికన మాస్టర్ ప్లాన్ తయారయింది అన్నారు. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు అభివృద్ధి చేసుకుంటామే తప్పా అనవసరంగా కొట్టివేతలు ఉండవు అని ఎమ్మెల్యే అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 అడుగులు ఉన్నచోట ప్రస్తుతానికి 63 అడుగులు తీసుకుని డెవలప్మెంట్ చేస్తామన్నారు. జాతీయ రాష్ట్ర రహదారులకు అనుసంధానమైన పట్టణ రోడ్లు అన్నీ 40 అడుగులుగా మాస్టర్ ప్లాన్ లో పొందుపరిచారు అన్నారు. అవసరం మేరకే రోడ్లు తీసుకుని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. మాస్టర్ ప్లాన్ అనుగుణంగా పట్టణం పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. కొత్తగా నిర్మాణాలు చేపట్టే వాటికీ కొత్త మాస్టర్ ప్లాన్ నిబంధనలు వర్తిస్తాయన్నారు. వెంటనే రోడ్లు వెడల్పు చేస్తారని జరుగుతున్న ప్రచారం సరి అయినది కాదన్నారు. జిల్లా హెడ్ క్వాటర్ అవసరాలకు అనుగుణంగా ఆక్రమణలు తొలగిస్తారు తప్పా మాస్టర్ ప్లాన్ అనుగుణంగా కొట్టివేతలు ప్రస్తుతం ఉండవని ఎమ్మెల్యే ఆనంద రావు స్పష్టం చేశారు.

## దొంతికుర్రు అంగన్వాడీలో పౌష్టికాహార పక్షోత్సవాల ముగింపు



కాట్రేనికోన ఏప్రిల్ 23 మనం న్యూస్ దొంతికుర్రు అంగన్వాడి కేంద్రంలో గర్భవతులు, బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ పై అవగాహన కల్పించారు. స్థానికంగా పౌష్టికాహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సిహెచ్ జయ వాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజంలో అనేక సమస్యలు, కష్టాలను తెచ్చిపెడతాయని, చిన్ననాటి నుంచి పిల్లలు బడి మానకుండా బాధ్యతగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. బయట ఆహారాలను విడనాడి ఇంట్లో వండిన పౌష్టికఆహారాన్నే పిల్లలకు పెట్టాలని, టెలివిజన్, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ చిన్ననాటి నుండి పిల్లలకు మంచి ఆహార అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత ను నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో, సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీను, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతులకు ఉచిత ఉపకరణాల పంపిణీ









- పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 20 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని వెల్లడించిన మంత్రి దుర్గేష్
- విభిన్న ప్రతిభావంతులు సంపూర్ణ ధైర్యం, స్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించిన మంత్రి దుర్గేష్

నిడదవోలు ఏప్రిల్ 23 మనం న్యూస్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి తగిన ప్రోత్సాహం అందిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శారీరక, మానసిక వైకల్యం, దృష్టి లోపం, వాద్య వినికిడి లోపం వంటి 20 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వీలు కలిగే విధంగా తయారు చేసిన వీల్ ఛైర్ లు, వినికిడి యంత్రాలు తదితర ఉపకరణాలను ఉచితంగా పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పంపిణీ చేశారు. పాఠశాల విద్యాశాఖ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ లు ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభుత్వం తరపున కేవలం ఉపకరణాలు ఇవ్వడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దాలని ఆలోచిస్తున్నారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సాధారణ విద్యార్థులతో సమానంగా ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మనోధైర్యం కోల్పోకుండా విభిన్న ప్రతిభావంతులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని మంత్రి దుర్గేష్ స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు స్వయంగా ఉపకరణాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు ఇస్తున్న రూ.3000 పెన్షన్ ను యుద్ధప్రాతిపదికన రూ.6000కు పెంచిందని తెలిపారు. అంతేగాక మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15000 పెన్షన్ అందిస్తూ తోడ్పాటునిస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక అవసరాలుంటాయని అన్నారు. వారి అవసరాలను గమనించి తోడ్పాటు అందిస్తే సంపూర్ణంగా ఆరోగ్యవంతులైన వారి కంటే అద్భుతంగా ముందుకు వెళ్లగలరని కూటమి ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వారికి సహకారం అందించాలని, చదువు పూర్తయ్యాక ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.నిడదవోలు నియోజకవర్గంలోని కొందరు దివ్యాంగులు జనసేన నేత రంగా రమేశ్ ద్వారా తనను కలిశారని, వారి ఆలోచనలు తప్పకుండా అమల్లోకి తీసుకువస్తామని హామీనిచ్చారు.అన్ని అవయవాలు బాగున్నవారి కంటే ప్రత్యేక అవసరాలున్న వారిని విభిన్న ప్రతిభావంతులుగా పిలుచుకుంటామన్నారు. అవయవాలు బాగున్న వారికి కూడా ఏదో సమస్య ఉంటుందని ఈ క్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఆత్మధైర్యంతో ఉండాలని, ఆత్మస్థైర్యం తగ్గకూడదన్నారు.విభిన్న ప్రతిభావంతులు సైతం అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిల్లోకి వెళ్లిన కథనాలను పత్రికల్లో చూస్తూ ఉంటామని తెలిపారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని భరోసానిచ్చారు. మనోధైర్యంతో ఉండగలిగితే జీవితంలో అనుకున్నది సాధిస్తారని స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా బాగా చదువుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు.ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఉపకరణాలు అందుకున్న వారిలో పెరవలికి చెందిన ఆకుల వెంకట రామ చరణ్, ఎస్. నాగదిలీప్, కానూరుకు చెందిన టి.దేదీప్య, సబ్బితి వివేక్, ఉండ్రాజవరానికి చెందిన వీరమల్లు చేతన్ దుర్గ, గన్నామని గౌతమి, ఎంబి వెంకట తేజ, కె.పవన్ కుమార్, ఆర్ జోత్స్న సత్య, నిడదవోలు మండలానికి చెందిన బత్తిన అశ్విత్ కుమార్, బి లక్ష్మీ అర్షిత,పినిశెట్టి హర్షిణి, ఎం బాబు, బి. విజయ శ్రీ, కె.మౌనిక, జీవీ సూర్య ఈశ్వర వినయ్, ద్వారక పూజిత, సత్య ప్రకాష్, యాదోలు వరుణ్ తేజ్, డి. ఇలియా ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా పరిషత్ సభ్యులు, సమిశ్రగూడెం గ్రామ సర్పంచ్, సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అండ – దండ కార్యకర్తలే

### కార్యకర్తల పార్టీ తెలుగుదేశం - కార్యకర్తలను నాయకులుగా తయారు చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం



విజయవాడ సెంట్రల్ 23 ( మనం న్యూస్ ) 27,25,23 డివిజన్ ల మహాసభలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బొండా ఉమ పాల్గొన్నారు.నియోజకవర్గంలోని 27 వ డివిజన్ ఇన్చార్జిగా నవనీతం సాంబశివరావు, అధ్యక్షులు దాసరి జయరాజు, సెక్రటరీ మల్లంపల్లి సురేష్ బాబు, 25వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాథ్, సెక్రటరీ ఇనుకుల సాయి బాబు , ఇంచార్జి కాజా సుబ్బారావు, 23వ డివిజన్ ఇంచార్జ్ నెలిబండ్ల బాలస్వామి, అధ్యక్షులు చింతా దుర్గారావు, సెక్రటరీ ఆలపాటి రాముని యం ఎల్ ఏ బొండా ఉమా నియమించారు. బుధవారం ఉదయం 11”గం లకు “ విజయవాడ సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 27వ డివిజన్, 25వ డివిజన్, 23వ డివిజన్ ల నూతన కమిటీ మహాసభలు నిర్వహించారు..ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఈ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ 43 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి తెలుగుదేశం పార్టీ అనేకమంది కార్యకర్తలను నాయకులుగా తయారు చేసినటువంటి చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉన్నది అని ఆనాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి రావడమే కాకుండా ఆనాడు 2 రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన భాగం, అనేక రకాల ప్రజలకు అవసరమైన వినూత్న పథకాలను ప్రవేశపెట్టినది ఆనాటి తెలుగుదేశం పార్టీ అధినేత యన్. టి. ఆర్ అని.ఆ మహనీయుని పాలనను పునికిపుచ్చుకున్నటువంటి ప్రజానేత ఈనాటి ముఖ్యమంత్రివర్యులు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అని, ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగుదేశం పార్టీ చరిత్రను ప్రధాన ఘట్టాలను, ఆయా సందర్భాలలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీలో అమరులైనటువంటి మహనీయుల గురించి వివరించి.ఈ సంవత్సరం మేలో జరగబోయే మహానాడు కడపలో జరుగుతుందని, మహానాడు జరగబోయే లోపు స్థానికంగా గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు మహాసభలు జరుపుకోవాలని రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చిన సందర్భంలో, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో ఉన్న డివిజన్ మహాసభలను గత 20రోజుల నుంచి ప్రారంభించుకొని నూతన కమిటీలను అంతర్గతంగా పార్టీలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యబద్ధంగా, కార్యకర్తలు నాయకుల అభిప్రాయం మేరకు నూతన కమిటీ నాయకత్వాన్ని ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, దానిలో భాగంగా ఈరోజు 27,25,23 డివిజన్ ల మహాసభలను నిర్వహించి.ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన హామీలను నాయకులకు కార్యకర్తలకు గుర్తు చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినాక పెంచినటువంటి పెన్షన్లను నేరుగా ఇంటి వద్దకే తీసుకొని వెళ్లి అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లను తిరిగి పునరుద్ధరించామని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, రాబోయేటువంటి రోజులలో తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకుంటే ఎంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయనున్నామని, 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల లోపు మహిళలకు ఏడాదికి 18 వేల రూపాయల చొప్పున త్వరలోనే అందించనున్నామని, త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించనున్నామని, ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నటువంటి నూతన రేషన్ కార్డు దారులకు దరఖాస్తులు కూడా త్వరలోనే స్వీకరిస్తామని.రాబోయేటువంటి పాలన గడిచిన ఈ తొమ్మిది నెలల పాలనను మించి ఉంటుందని , ప్రజా రంజికమైన పాలనను అందిస్తామని ఇప్పటికీ నియోజకవర్గంలో తాను శాసన సభ్యులుగా ఎన్నికైన తర్వాత ?193 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇంకా మిగిలిపోయినటువంటి కొన్ని పనులకు టెండర్లు కూడా పిలిచామని ఈ నియోజకవర్గాన్ని ఒక మోడ్రన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, నియోజకవర్గంలోని డివిజన్లో సమస్యలు లేనటువంటి నియోజకవర్గంగా తీర్చిదిద్దతామని, ప్రభుత్వపరంగా ప్రజలకు అందవలసినటువంటి అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గ శాసనసభ్యులుగా తాను నేరుగా ప్రజలకు అందజేస్తానని.నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఉన్నటువంటి సమస్యలు వాటి పరిష్కార మార్గాలు తనకు తెలుసని వాటి పరిష్కార దిశగా ప్రతిరోజు అడుగులు వేస్తున్నామని, ప్రజలకు అభివృద్ధి సంక్షేమాలు అందించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో రావులపాలెం మండల విద్యార్థుల ప్రతిభ

- మండలం ఉత్తీర్ణత శాతం .
- 577 మార్కులతో గవర్నమెంట్ స్కూల్స్ మండల ప్రధమ స్థానం జెడ్పి బాలికల హై-స్కూల్ రావులపాలెం విద్యార్థిని.
- 593 మార్కులతో ప్రైవేట్ స్కూల్స్ మండల ప్రధమ స్థానం శ్రీ చైతన్య స్కూల్ రావులపాలెం.





రావులపాలెం ఏప్రిల్ 23 మనం న్యూస్. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 2025 ఫలితాలు రావులపాలెం మండలంలోని మొత్తం తొమ్మిది జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గాను మొత్తం 598 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 474 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఉత్తీర్ణత శాతం 79.3%, జిల్లా ప్రజా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల పొడగట్లపల్లి-96%తో మొదటి స్థానంలో నిలిచింది. వరుసగా మండలంలోని మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు వివరాలు 1.వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల- రావులపాలెం ప్రథమ స్థానము, 2.కె యశస్విని నాగశ్రీ ,జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఈతకోట- ద్వితీయ స్థానము, 3.అత్తిలి పూజిత, జడ్పీహెచ్ఎస్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల పొడగట్లపల్లి -తృతీయ స్థానము సాధించారు. ప్రైవేటు యాజమాన్యంలో మండలంలో పది ప్రైవేటు పాఠశాలలోని పరీక్షకు హాజరవ్వగా 537 ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు 529 ఉత్తీర్ణత శాతము సాధించారు. 98.5% గా .మండలంలోని మొదటి మూడు స్థానాలు 593, 591, 589 లో శ్రీ చైతన్య స్కూల్ రావులపాలెం వారు సాధించారు. మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కలిపి మొత్తం విద్యార్థులు 1135 మంది విద్యార్థులు పరీక్షకుహాజరవగా ఉత్తీర్ణులైనవారు 1003. ఉత్తీర్ణత శాతము 88.4% సాదించారు. మండలంలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ లు అభినందించినారు.

## దేశ ఐక్యతని దెబ్బతీయాలనే కుతంత్రంతో ఉగ్రవాదులు పిరికిపంద చర్య

– అక్కల గాంధీ




మైలవరం ఏప్రిల్ 23 మనం న్యూస్:స్థానిక జనసేనపార్టీ కార్యాలయం ముందు ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ జెండాని అవనతం చేసిన జనసేన రాష్ట్రఅధికార ప్రతినిధి అక్కల గాంధీ, పార్టీ శ్రేణులు. ఉగ్రవాద దాడిలో మరణించిన వారి పట్ల మౌనం వహించి సంతాపం తెలిపిన జన సైనికులు. ఉగ్రవాదుల చర్యని తీవ్రంగా ఖండించిన అక్కల గాంధీ.దేశ ఐక్యతని దెబ్బతీయాలనే కుతంత్రంతో ఉగ్రవాదులు పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మూడు రోజుల పాటు జనసేనాని ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడి. ఈ కార్యక్రమంలో నూతనంగా మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన పోనకళ్ళ నవ్యశ్రీ, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పురమా సతీష్, మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, రెడ్డిగూడెం మండలపార్టీ అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆకుతోట ఈశ్వర్, టౌన్ ఉపాధ్యక్షులు జీ.వి.రవితేజ, మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ పై దాడి ఇద్దరు అరెస్ట్



కాట్రేనికోన ఏప్రిల్ 23 మనం న్యూస్. కాట్రేనికోన పంచాయతీ పరిధిలో ని వేట్లపాలెం గ్రామం నందు బెల్ట్ షాప్ పై దాడి చేసి 464 నూట యానభై ఎం ఎల్ బాటిల్ లు, నూట ఎనిమిది బీరు బాటిల్ లు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని కాట్రేనికోన ఎస్ ఐ అవినాష్ తెలిపారు

## పవర్ టిల్లర్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు





రావులపాలెం ఏప్రిల్ 23 మనం న్యూస్. రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న పవర్ టిల్లర్లను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన కల్లూరి వీరభద్రం, పేరవరం గ్రామానికి రావిపాటి కాశీ విశ్వనాథం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఇందుకూరి సూర్యనారాయణ రాజులకు సబ్సిడీ పై ఈ పవర్ టైలర్ లను అందించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాయల జగన్నాథం, కాస సాగర్, సాధనల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం ఏప్రిల్ 23 మనం న్యూస్. రావులపాలెం మారుతీ నగర్ లో అగ్ని ప్రమాదానికి గురై ఇళ్లు కోల్పోయిన అడపా ప్రసాద్, తిరపాతిరావు కుటుంబ సభ్యులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. బాధితులకు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేశారు. అన్ని విధాల అండగా ఉండి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భాదిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశించారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ





ఉగ్రవాదులు దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.రావులపాలెం ఏప్రిల్ 23 మనం న్యూస్. మంగళవారం కాశ్మీర్లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంపై 28 మంది మరణించిన సంగతి విదితమే అయితే దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం సాయంత్రం కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి మృతులకు ఆత్మశాంతి చేకూరాలని ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించాలని నిరసన ర్యాలీ చేశారు. అనంతరం కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## వీవీఎస్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు




యు. కొత్తపల్లి ఏప్రిల్ 23(మనం న్యూస్)వి. వి. ఎస్ పాఠశాలలో10తరగతి విద్యార్థులు ప్రతిభను కనబరిచారు బుధవారం విడుదల అయినా 10వ తరగతి పరీక్షఫలితాలలో 100% ఉతిర్ణత సాధించినట్లు వి.వి.ఎస్ విద్య సంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు 583 మార్కులు తో పి. చేర్మిళ ప్రథమ స్థానం 574 మార్కులతో ఓ.అభి ద్వితీయ స్థానం 573 మార్కులతో జి. ప్రవల్లిక తృతీయ స్థానం సాధించారని పేర్కొన్నారు అలాగే 13 మంది విద్యార్థులు 500 మార్కులు సాధిచినట్ల తెలిపారు ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ అనిశెట్టి సత్యానంద రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయరాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు

## పోలవరం మండలంలో పదవ తరగతి టాపర్ ద్రాక్షారపు మన్విత..

**మండలంలో ఉత్తీర్ణత శాతం 65.88..**



పోలవరం,ఏప్రిల్23( మనం న్యూస్): పోలవరం మండలంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత 65.88 శాతం వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి జె.సురేష్ బాబు తెలిపారు. మండలంలో పదవ తరగతి పరీక్షలలో 10 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 340 మంది హాజరుకాగా 224 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు.బాలురు 177 మంది, బాలికలు 163 మంది పరీక్షలకుహాజరు కాగా 224 మంది ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు. మండలంలో స్థానిక ఆర్ సిఎం స్కూలు విద్యార్థిని ద్రాక్షారపు మన్విత 585 మార్కులతో మండల టాపరుగా నిలిచారని ఆయన అన్నారు. గూటాల జిల్లా పరిషత్ హై స్కూల్ క విద్యార్థిని కాళంగి తన్మయి 562 మార్కులతో స్కూల్ ఫస్ట్ గా నిలిచారని, పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన ఉగ్రిపల్లి సాయి సుదీర్ 550 మార్కులతో హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు.

## అవసరాలకు అనుగుణంగా ఇసుక నిల్వలు భద్రపరచాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**



అమలాపురం ఏప్రిల్ 23:మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఋతు పవనాల సీజన్ వర్షాకాలంలో భవన నిర్మాణ రంగ అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను స్టాక్ యార్డులలో భద్రపరచాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతిపాదించిన పలు అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారులకు దగ్గరగా ఉన్న ఇసుక రీచులలో స్టాక్ యార్డ్ లను నిర్వహించి ఇసుక నిల్వలు చేయాలని ఆదేశించారు. రావులపాలెం స్టాక్ యార్డ్లో 1,10,000 మెట్రిక్ టన్నుల ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన గోపాలపురం, జొన్నాడ, అమలాపురం స్టాక్ పాయింట్లో కూడా గరిష్టంగా ఇసుక నిల్వలు చేయాలన్నారు. స్టాక్ పాయింట్లు ఆవాసాల మధ్య కాకుండా సంబంధిత తాసిల్దార్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందుతూ స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఇటీవల కొత్తపేట మండలంలో ప్రతిపాదిత ఐదు సెమీ మెకనైజ్డ్ రీచులకు నిర్వహణకు సంబంధించి టర్నోవర్ నెట్వర్క్ ఇసుక తవ్వకాలు నిర్వహణ కొరకు తుది నివేదిక నేటి సాయంత్రానికి రూపొందించిన ఎడల గురువారం ఏజెన్సీని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కపిలేశ్వరపురం మండలంలో పట్టా భూములలో ఇసుక సేకరణ కొరకు ఆరు రీచులకు గాను నాలుగు రీచ్ లకు పర్యావరణ అనుమతులు వచ్చేయన్నారు. వీటి తవ్వకాలకు త్వరలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి, గోదావరి హెడ్ వర్క్స్ ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీధర్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి శంకరరావు, డిపిఓ శాంతిలక్ష్మి ఆర్డీవో డి.శ్రీనివాసరావు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్, రియాల్టీ ఇన్స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ కె హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల విజయ కేతనం



మైలవరం ఏప్రిల్ 23 మనం న్యూస్:స్థానిక ఎస్ ఎస్ కె హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల 30 మంది విజయం సాధించారు. 100 % పాస్ 30 మంది విద్యార్థులకు 500 పైన మార్కులు సాధించారు. మారుమూల గ్రామాల విద్యార్థులను తీర్చిదిద్దిన ఎస్ ఎస్ కె హైస్కూల్ యాజమాన్యం, గురాజుపాలెం గ్రామానికి చెందిన నల్లగొండ కృష్ణారావు కుమార్తె తేజశ్రీ నాగ సింధు 592 మార్కులు, కృష్ణారావు పాలెం గ్రామానికి చెందిన ఆసియా కు 588 మార్కులు సాధించారు. విద్యార్థులను అభినందించిన ఎస్ ఎస్ కే హైస్కూల్ డైరెక్టర్ జి మోహన్ రావు మరియు సిబ్బంది.

## పోలవరం ఎడమ కాలువ పీకేజీ 3 పనులు క్రిష్ణవరం వద్దపరిశీలించిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.





జగ్గంపేట/ కిర్లంపూడి ఏప్రిల్ 23:మనం న్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలోని కృష్ణవరం గ్రామంలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పేకేజీ 3 పనులను బుధవారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడుతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరును ఇంజనీర్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉదయం నుంచి ఏలేరు ఎడమ కాలవ పనులు పరిశీలిస్తున్నామని ,ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక టార్గెట్ పెట్టారని 2025 జూన్ నాటికి పోలవరం ఎడవకాల ద్వారా రైతులకు నీళ్లు అందించాలని సంకల్పంతో పనులు వేగవంతం చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఇక్కడ కి రావడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తాళ్లూరు లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందించేందుకు సిమెంట్ పైపులను ఉపయోగించే వారిని ఆ పైపులు పూర్తిగా పాడవడంతో 31 వేల ఎకరాల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అనేకసార్లు విన్నవించుకున్నారని వాటిని కూడా తొందర్లో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా నాని బాబు అడపా భరత్, బో దిరెడ్ల సుబ్బారావు,జగ్గంపేట డిసి నీలం శ్రీను, కాట్రావులపల్లి డిసి కంటే రామారావు, అడబాల వెంకటేశ్వరరావు,మంగ రౌతు రాము, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలి



యు. కొత్తపల్లి ఏప్రిల్ 23 ( మనం న్యూస్) రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని అమ్ముకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రైతులకు సూచించారు బుధవారం ఎండపల్లి, నాగులపల్లి గ్రామాలలో అయిన పర్యటించి రైతుల ధాన్యం కల్లాలను పరిశీలించి 22 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని రైతుల అంగీకారంతో కొనుగోలు చేస్తామని 1్న1్న శాతం తేమకు క్వింటాకు ఒక కేజీ తరుగు ఇవ్వాల్సిందిగా ఆయన తెలిపారు ఈయన వెంట ఏవో జోగిరాజు, ఏ ఈ ఓ నాగేంద్ర తదితరులు ఉన్నారు

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత

యు.కొత్తపల్లి ఏప్రిల్ 23 (మనం న్యూస్) ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణ శాతం అధికంగా ఉందని మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ తెలిపారు బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎండపల్లి హై స్కూల్ నుండి వైయస్ వెంకటసుద, దడల అక్షయ 586 మార్కులు సాధించగా వాకా తిప్ప హై స్కూల్ నుండి ఎం మహాలక్ష్మి584 మార్కులతో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాల నుండి 814 మంది పరీక్షలకు హాజరు కాగా 614 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు

## కొప్పిగుంట లో గడ్డివాము దగ్ధం



కాట్రేనికోన ఏప్రిల్ 23 మనం న్యూస్ మండల పరిధిలోని కొ ప్పిగుంట గ్రామంలో మంగళవారం రాత్రి గడ్డివాము దగ్ధమైంది. సమీపంలో ధాన్యం రాశులు ఉన్నాయి. కముజు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి చెందిన గడ్డివాము దగ్ధమైంది. వ్యక్తిగత కక్షతో తమ ధాన్యం రాశులను తగలబెట్టాలని ఉద్దేశంతో గడ్డివాము దగ్ధం చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## హైస్కూల్ విద్యార్థులకు లక్ష రూపాయలు నగదు పురస్కారం అందించిన కడియాల కాశీ అన్నపూర్ణ



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 23 మనం న్యూస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దాత కడియాలకాశీ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలు ఉన్నత లక్ష్యాలతో సమున్నత స్థానాలను అది రోహిస్తున్నారని కొనియాడారు.ఈ పాఠశాల ఉన్నత ప్రమాణాలతో నడుపుతున్నందుకు అభినందించారు. 2024 సంవత్సరంలో 10 వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చి 584 మార్కులు సాధించిన సైరాభాను కు 25 వేల రూపాయల నగదు, 552 మార్కులు సాధించిన టి.కిర్తన కు 20 వేల రూపాయల నగదు, 500 మార్కులు పైగా సాధించిన 5 గురు విద్యార్థులకు 5 వేల రూపాయలతో పాటు ఇంటర్మీడియట్ లో కాలేజీ 1,2 వచ్చిన షేక్ రబియా, టి. నాగ త్రివేణి లకు 5 వేలు చొప్పున మొత్తం1 లక్ష రూపాయలు డాక్టర్ కడియాల రామారావు జ్ఞాపకార్థం నగదు పురస్కారాన్ని కడియాల కాశీ అన్నపూర్ణ అందజేశారు. ఈ. సందర్భంగా ఆమెను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## డాక్టర్ గవరసాన సేవలు చిరస్మరణీయం




బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ జోనల్ మేనేజర్ శేషగిరిరావు. గొల్లప్రోలు ఏప్రిల్ 23. మనం న్యూస్. ప్రవాస భారతీయులు, ప్రముఖ క్యాన్సర్ పరిశోధకులు డాక్టర్ గవరసాన సత్యనారాయణ విద్య, వైద్య రంగాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ జోనల్ మేనేజర్ రెడ్ల శేషగిరిరావు పేర్కొన్నారు. గొల్లప్రోలు లోని గాంధీ నగర్ లో గల శ్రీ స్వామి వివేకానంద జ్ఞాన మందిరంలో స్వచ్ఛ గొల్లప్రోలు ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ గవరసాన 5వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన గవరసాన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం డాక్టర్ గవరసాన పాఠశాల స్థాపించి అభివృద్ధి చేయడమే కాకుండా, మరో పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించారన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి వైద్య సహాయం అందించారని తెలిపారు. డాక్టర్ గవరసాన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, కొమ్ము సత్యనారాయణ, చోడపు నీడి పుల్లపరాజు, కర్రి కొండలరావు, మలిరెడ్డి నారాయణరావు పెదిరెడ్ల వెంకట రాజు, చేదులూరి సత్యనారాయణ, మలిరెడ్డి సత్యనారాయణ, బోడకుర్తి మహేష్, కీర్తి ఆదినారాయణ, గుదే నాగు, బి వెంకటరమణ,కంకటాల వాసు, జ్యోతుల సత్తిబాబు, దర్శిపూడి విశ్వేశ్వర రావు, మైనం రాజశేఖర్, భారత శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలు లో కాట్రేనికోన కు జిల్లా లో రెండవ స్థానం



కాట్రేనికోన ఏప్రిల్ 23 మనం న్యూస్ బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కాట్రేనికోన మండలంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్స్ మంచి ఫలితాలను సాధించడం జరిగిందని ఎం ఈ ఓ 2 వెంకట రమణ తెలిపారు. కాట్రేనికోన మండలం జిల్లా లో రెండవ స్థానం లో నిలవడం జరిగిందని తెలిపారు . మొత్తం 595 మందికి గాను 581 మంది విద్యార్థులు పాస్ అయి నట్లు 14 మంది విద్యార్థులు ఫెయిల్ అయి నట్లు అయన తెలిపారు .జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కందికుప్ప విద్యార్థిని బడుగు శ్రీ రక్షిత 582 మార్కులతో మండలం ఫస్ట్, 580 మార్కులు తో ఎం లక్ష్మి రెండవ స్థానం, కే మైథిలి 567 మార్కులు తో మూడవ స్థానం సాధించడం జరిగింది.

## పహలగామ్ లో ఉగ్రవాదుల హత్యాకాండ దుర్మార్గ చర్య

**తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను జల్లెడ పట్టాలి.**

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా ఏరివేయాలి.**

**ఉగ్రవాదుల ఘాతుకాన్ని భారతీయులందరూ తీవ్రంగా ఖండించాలి.**



కొత్తపేట ఏప్రిల్ 23 మనం న్యూస్. జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు మాట్లాడుతూ, జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తున్నామని, మతం పేరుతో ఉగ్రవాదులు ఈ దాడి చేయడం అమానవీయం, హేయమైన చర్య అని, ఈ దాడిలో జీవితాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కతాటిపైకి రావాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే పాకిస్థాన్ లాంటి దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్





నిడదవోలు ఏప్రిల్ 23 మనం న్యూస్బుధవారం విడుదలైన పదో తరగతి 2025 ఫలితాల్లో నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలంలో రెండవ, మూడో స్థానం సాధించిన సత్యవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కత్తుల కుసుమ(560/600), కలవకుంట్ల సూర్యతేజ(558/600)లను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. మరింత బాగా చదివి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని మంత్రి దుర్గేష్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## వీవీఎస్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు




యు. కొత్తపల్లి ఏప్రిల్ 23(మనం న్యూస్)వి. వి. ఎస్ పాఠశాలలో10తరగతి విద్యార్థులు ప్రతిభను కనబరిచారు బుధవారం విడుదల అయినా 10వ తరగతి పరీక్షఫలితాలలో 100% ఉతిర్ణత సాధించినట్లు వి.వి.ఎస్ విద్య సంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు 583 మార్కులు తో పి. చేర్మిళ ప్రథమ స్థానం 574 మార్కులతో ఓ.అభి ద్వితీయ స్థానం 573 మార్కులతో జి. ప్రవల్లిక తృతీయ స్థానం సాధించారని పేర్కొన్నారు అలాగే 13 మంది విద్యార్థులు 500 మార్కులు సాధిచినట్ల తెలిపారు ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ అనిశెట్టి సత్యానంద రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయరాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు


## గ్రామదేవత శ్రీ ఎరిణమ్మతల్లీ అమ్మవారిని దర్శించుకున్న కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్





రావులపాలెం ఏప్రిల్ 23 మనం న్యూస్. ఈతకోట గ్రామ దేవతను దర్శించుకున్న డిఎస్పీ మురళీమోహన్మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతలు శ్రీ ఎరిణమ్మతల్లీ శ్రీ పోలేరమ్మతల్లీ అమ్మవార్ల తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ బుధవారం గ్రామ దేవతలను దర్శించుకున్నారు. పసుపు కుంకమ చీర రవిక గాజులను గ్రామ దేవత శ్రీ ఎరిణమ్మతల్లీకి సమర్పించుకుని అమ్మవారి ఆశీర్వాదాం పొందారు. ఆయనతో పాటు రావులపాలెం రూరల్ సీఐ .సి హెచ్ విద్యాసాగర్. ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ అమ్మవార్లను దర్శించుకున్నారు వీరికి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పారిశ్రామిక భద్రతా సమావేశం



కొత్తపేట ఏప్రిల్ 23 మనం న్యూస్. కొత్తపేట డివిజన్కు సంబంధించిన పారిశ్రామిక భద్రతా సమావేశం, రెవెన్యూ డివిజనల్ అధికారి కొత్తపేట ఛాంబర్లో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ పి. శ్రీకర్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యాలు అన్ని భద్రతా ప్రోటోకాల్లను పాటించాలని, కార్మికులకు శిక్షణ ఇవ్వాలని, కార్మికులకు భద్రతా జాగ్రత్తలపై హ్యాండ్బుక్ ఇవ్వాలని, సమీపంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని, రసాయన కర్మాగారాల్లో చట్టబద్ధంగా మాక్ డ్రిల్లు నిర్వహించాలని ఆదేశించారు.ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఈతకోట, అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఈతకోట, నెక్కంటి సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఈతకోట, వసిష్ట పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, అవిడి, ఛాయిస్ కానింగ్ కంపెనీ పోతుకూరు, పద్మశ్రీ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, దేవరవల్లి - ఫ్యాక్టరీ యాజమాన్యాలు పారిశ్రామిక భద్రతా సమావేశంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాకినాడ ఎ.వి.మురళీ కృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ - సిహెచ్. విద్యా సాగర్, సిఐ,పి. శ్రీనివాస్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్, ఈఓపిఆర్డీ జి. కృష్ణ, పిహెచ్సి వైద్యులు సాయి లేఖ డాక్టర్ కె స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో జిల్లా ప్రథమ స్థానంలో తాడేపల్లిగూడెం శ్రీ చైతన్య విద్యార్థి.




పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్23,మనం న్యూస్నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాను గర్వపడేలా చేసిన ఘన విజయం తాడేపల్లిగూడెంలోని శ్రీ చైతన్య స్కూల్కు దక్కింది. ఈ పాఠశాలకి చెందిన విద్యార్థి ఏ. హేమంత్ సాయి 597 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించడం విశేషం.ఈ గొప్ప విజయంతో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులంతా ఆనందంలో మునిగిపోయారు. క్రమశిక్షణ, కఠినమైన విద్యాభ్యాసం, మరియు సదా ప్రోత్సహించే శ్రీ చైతన్య విద్యా విధానం తో ఉపాధ్యాయుల మార్గదర్శమే ఈ ఫలితానికి ప్రధాన కారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు.విద్యార్థి పరిపూర్ణ సమర్థతను చాటుతూ అన్ని విషయాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు అని పాఠశాల ఏ. జి.ఎం సుంకర పార్ధ సారధి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి పురస్కారాలు, అభినందనలు వెల్లువెత్తాయి.ఇది ఇతర విద్యార్థులకు ప్రేరణ కలిగించే ఘట్టంగా నిలుస్తోంది అని పాఠశాల కో-ఆర్డినటర్ రామారావు తెలిపారు. జిల్లాలో విద్య ప్రమాణాల్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ఈ విజయం ఒక చిహ్నంగా మారింది అని హాస్టల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అన్నారు.హాజరైన విద్యార్థులలో 590 పైన నలుగురు విద్యార్థులు సాధించారని అంతేకాకుండా 127 మంది విద్యార్థులలో 25 సబ్జెక్టులలో 100కి 100 మార్కులు వచ్చాయి అని స్కూల్ డీన్ మూర్తి నివేదక ఇచ్చారు.ఉత్తమమైన విద్యను అందించిన అధ్యాపకబృందాన్ని సి ఇంచార్జి రాము అభినందించారు.ఈ సందర్భంగా అధికారుల అనుమతితో పాఠశాల సిబ్బంది మరియు విజేతలతో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గంగరాజు పట్టణ పురవీధుల్లో ఆనందోత్సాహాల నడుమ స్వీట్స్ పంచుతూ ర్యాలీ నిర్వహించారు. పలువురు పెద్దలు,విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రులు ప్రత్యక్షంగా పాఠశాలకు హాజరై మరియు చారవాణీ ద్వారా ప్రశంసలతో శ్రీ చైతన్య అధ్యాపక బృందాన్ని,యాజమాన్యాన్ని ప్రశంసించారు.

## ఉగ్రదాడులను ఖండిస్తు జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



జగ్గయ్యపేట ఏప్రిల్ 23 మనం న్యూస్ పెహల్గావులో ఉగ్ర దాడిని నిరసిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాలతో జనసేన నేతలు జగ్గయ్యపేటలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డులో జనసేన నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతి చెందిన పర్యటకులకు శ్రద్ధాంజలి ఘటించారు.బి ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తో సహా జనసేన నేతలుమాట్లాడుతూ ఉగ్రవాదుల చర్య పిరికిపంద చర్య అని అన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి చేకూరలని, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కాశీ కిషోర్, షేక్ సత్తార్, పకలపాటి డేవిడ్ రాజు, జనసేన పార్టీ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ, పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, ఆంధ్ర ప్రదేశ్ బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, నాయకులు ఆవాల భవాని ప్రసాద్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, న్యాయవాది సిరివెళ్ల శ్రీనివాసరావు, మేడూరి వెంకటాద్రి, కాసర్ల బాలస్వామి, చాపల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీనివాసరావు, బండి నరేష్, నాగేంద్ర బాబు వీర మహిళలు చిలుకూరి శిరీష, రామిశెట్టి తిరుమలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఫలాలు లక్షిత వర్గాలకు అందించడం లో అధికారులు కీలక భూమిక పోషించాలి

**ఎంపీ హరీష్**




అమలాపురం ఏప్రిల్ 23: మనం ప్రతినిధి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు లక్షిత వర్గాలకు అందించ డంలో అధికారులు కీలక భూమిక పోషించాలని స్థానిక పార్లమెంట్ సభ్యులు జి హరీష్ మాధుర్ అన్నారు.జిల్లా పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలతీరు తెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై స్థానిక కలెక్ట రేట్లో బుధవారం జరిగిన దిశ జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మానటరింగ్ కమిటీ సమావేశం విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, నేషనల్ హెల్త్ మిషన్, పీఎం పోషణ్, , సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి విశ్వకర్మ పీఎం సూర్య ఘర్ తదితర కేంద్ర ప్రాయోజిత పథకాల తీరు తెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సామా న్యుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు సామాన్యులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహిస్తూ, వారికి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి పరంగా విభిన్న చర్యలు చేపడుతూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరిస్తూ, విస్తృత అవగాహన కల్పించా లన్నారు జిల్లాలో ప్రజలను చూస్తున్న సమస్యలను అధికారులకు వివిధ పథకాల అమలులో జరుగుతున్న జాప్యా లపై ఆరా తీసి వాటిలో పరిపాలన పరమైన సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించడానికి చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులతో ప్రాధాన్యత పనులకు పెద్ద పేట వేయడం జరుగుతుందన్నారు. వివిధ పథకాల అమల్లో నిధులు వినియోగంపై మౌలిక సదుపాయాలు కల్పనపై చర్చించడం జరిగిందన్నారు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా చిట్టచివరి లబ్ధిదారుల వరకు లబ్ధిని చేకూర్చాలని ఆదేశించారు రుణాల కల్పనలో లబ్ధిదారులకు ఉన్న సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో ఫలవంతమైన సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకు క్రమం తప్పకుండా దిశ మీటింగ్ నిర్వహిస్తూ అర్హులందరికీ లబ్ధిని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. తలసరి రోజువారి సగటున 55 లీటర్లు సురక్షితమైన నీటిని అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పనులను మరిం త వేగవంతం చేసేందుకు చర్యలు గైకొన్నామన్నారు. గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. ప్రకృతి వ్యవ సాయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, డయేరియా లాంటి వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా వాసులకు పరిశు ద్ధమైన తాగునీరు అందించాల న్నారు. క్రీడా మైదానా లను అభివృద్ధి చేయాలని, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించే స్థాయికి మన మైదానాలు ఉండేలా చర్యలు చేపట్టాలని, దానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. విద్యా రంగంలో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు. వినియోగదారులకు విద్యుత్ రాయితీ వచ్చేలా, దీపం పథకంలో గ్యాస్ బుక్ చేసుకున్న వారికి వెనువెంటనే నగదు జమ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని చెప్పారు.అనర్హుల పింఛన్లు గుర్తించే క్రమంలో జాగరూకత వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అనర్హుల పింఛన్లు గుర్తించే క్రమంలో అధికారులు జాగరూకత వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు సామాజిక పింఛన్ల అంశంపై జరిగిన సమీక్షలో భాగంగా ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థి బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్య పునాద న్నారు కోనసీమ జిల్లా 10వ తరగతి పరీక్షల్లో 91. 3% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలనకు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయాలన్నారు కేంద్ర జనరంజక పథకాల ద్వారా పేదరిక నిర్మూలన దిశగా ముందడుగు వేయాలన్నారు. 2027 నిర్వహించనున్న పుష్కరాలకు నియోజ కవర్గాల స్పెషల్ ఆఫీసర్ల సమా వేశం నిర్వహించి పుష్కర రిక్వైర్మెంట్ నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు డొక్కా సీతమ్మ మధ్యా హ్నబడి భోజనం ద్వారా విద్యార్థుల పోషకాహార స్థాయిలను మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావు ప్రజా ప్రతిని ధులు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట లో పెహల్గావ్ లో ఉగ్రదాడిని ఖండిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

**జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మృతులకు ఘన నివాళులు**



జగ్గయ్యపేట ఏప్రిల్ 23 మనం న్యూస్జమ్ము కాశ్మీర్ లోని స్విట్జర్లాండ్ గా పేరొందిన బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు.జగ్గయ్యపేట పట్టణంలో స్థానిక రైతు బజార్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఉగ్రదాడిని ఖండిస్తూ, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులర్యాలీ చేపట్టి నిరసన తెలియజేశారు.

**ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ....**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో టూరిస్టులపై ఉగ్రవాదులు చేసిన కిరాతక దాడి ఘటన దేశంలో ప్రతి ఒక్కరినితీవ్రంగా కలిచి వేసింది. దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్రలో భాగంగా ఉగ్రమూకలు దారుణ చర్యకు పాల్పడ్డాయి. ఈ ఉగ్రదాడిలో 28 మందికి పైగా మరణించినట్టుగా వార్తలు వస్తున్న తీరు మరింత బాధను కలిగిస్తుంది. దాడిలో తెలుగు వాళ్ళు కూడా మరణించడం అత్యంత బాధాకరం.బిఇలాంటి ఉగ్రదాడులు దేశ ఐక్యతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు. ఐక్యతతో తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమగ్ర వ్యూహంతో ఉగ్రవాదాన్ని, సంస్థలను అణిచివేయాల్సిన అవసరం ఉన్నది. ఈ విపత్కర పరిస్థితులను దేశం ఐక్యంగా ఎదుర్కొంటుందని నిరూపిద్దాం. బిఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబీకులకు ఈ ఘటన తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ఆ కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరుతున్నాను. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటిస్తూ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను, అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఇలాంటి వాటిపై రాష్ట్ర, కేంద్రం కఠినమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద (హిట్ రన్) కేసులలో బాధితులకు కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చే నష్ట పరిహారం అందేలా చేసిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు

**సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే ప్రథమ స్థానం లో నిలిచిన ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్.**







ఇప్పటి వరకు మొత్తం 101 మంది బాధితులకు 89.5 లక్షల రూపాయలు నష్ట పరిహారం అందజేత విజయవాడ సెంట్రల్ 23 ( మనం న్యూస్ ) వీరిలో రోడ్డు ప్రమాదం మరణించిన 26 కుటుంబాలకు 2 లక్షల చొప్పున, గాయపడిన 75 మందికి 50 వేల రూపాయల చొప్పున అందజేత ఎస్.వి రాజశేఖర్ బాబు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గౌరవ రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా నేతృత్వంలో సాంకేతిక పరిజ్ఞానంను ఆయుధంగా చేసుకుని ఎన్.టి.ఆర్ పోలీసు కమిషనరేట్ ను సాంకేతిక పరిజ్ఞానంలో దేశానికె తలమానికంగా నిలబెట్టాలనే ధ్యేయంతో స్మార్ట్ గా వ్యవహరిస్తూ టెక్నాలజీని ఉపయోగిస్తూ పలు అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణించిన లేదా శాశ్విత అంగవైకల్యం పొందిన వారికి సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు మరణించిన వారి కుటుంబాలకు 02 లక్షలు మరియు శాశ్విత అంగవైకల్యం పొందిన వారికి 50 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం వారు నష్ట పరిహారంగా అందించడం జరుగుతుందని తెలుసుకుని ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాద బాధితులను ఆర్థికంగా ఆదుకుని న్యాయం చేయాలనే సహృదయంతో రోడ్డు ప్రమాద (హిట్ రన్ కేసులలో) ( గుర్తు తెలియని వాహనాలు చేసిన రోడ్డు ప్రమాదాలలో) కేసుల చేధనకై మరియు కేంద్ర ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించడానికి కావాల్సిన అన్ని పత్రాలను సేకరించడానికి డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 01.04.2022 నుండి ఇప్పటి వరకు ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 253 జరిగిన రోడ్డు ప్రమాద (హిట్ %డ% రన్) కేసులు నమోదైనవి. బాధితులకు కేంద్ర ప్రభుత్వం వారు అందించే నష్ట పరిహారం కోసం చేయవలసిన అప్లికేషన్ కు సుప్రీం కోర్ట్ సూచనల మేరకు 1-4 ఫారాలలో కావాల్సిన అన్ని వివరాలను జనరల్ ఇన్సూరెన్స్, డిప్యూటి కలెక్టరేట్ కార్యాలయం మరియు కలెక్టరేట్ మొదలగు శాఖలను సమన్వయం చేసుకుంటూ కావాల్సిన పత్రాలను సమకూర్చుకుని పూర్తి వివరాలతో కూడిన ఫారాలను కలెక్టర్ కి పంపడం జరుగుతుంది. కలెక్టర్ సంబంధిత క్లైమ్ అధికారులకు పంపి బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేస్తారు. ఇప్పటి వరకు సదరు ప్రత్యేక బృందం వారు 200 కేసులకు సంబంధించిన ఫారాలను కలెక్టర్ కి పంపడం జరిగింది. వాటిల్లో 101 మంది బాధితులకు 89 లక్షల 50 వేల రూపాయల నగదు వారి వారి ఎకౌంటు లలో జమ చేయడం జరిగింది. పోలీస్ కమీషనర్ వీటిపై ప్రత్యేక చొరవ చూపి ఇన్సూరెన్స్ అధికారితో మాట్లాడి త్వరితగతిన వచ్చే విధంగా మాట్లాడటం జరిగింది. సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ ప్రథమ స్థానం లో నిలిచించింది. ఈ సంధర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... ఇప్పటివరకు హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులుగా ఉన్న 101 మంది 89.59 లక్షలు వచ్చాయి. ఇది చాలా సంతోషం, హిట్ అండ్ రన్ లో ఏదైతే ప్రక్రియ ఉందో ఆ ప్రక్రియ పూర్తి చేసి బాధితులకు అండగా నిలిచాము, గత 3 సంవత్సరాల్లో 253 హిట్ అండ్ రన్ కేసులు నమోదు అయ్యాయి, 101 మందికి నష్ట పరిహారం వచ్చింది, మిగతా వారికి త్వరలోనే వస్తుంది, ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ కొత్త ఒరవడిని సృష్టిస్తూ ముందుకు పోతుంది. ఒక సేఫ్టీ కల్చర్ నేపథ్యంలో సురక్ష అనే కార్యక్రమం చేపట్టి ఇప్పటికీ సుమారు 3000 సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. హిట్ అండ్ రన్ కేసులలో కచ్చితంగా వాహనం దొరకాలి అనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాం, వాహనం దొరికి ఇన్సూరెన్ ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు. సదరు బాధిత కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారితో రోడ్డు ప్రమాద వివరాలపై మాట్లాడటం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుండి నష్ట పరిహారం రావడంలో కీలకంగా వ్యవహరించిన . కృష్ణ మూర్తి నాయుడుని, డిప్యూటి కలెక్టర్ జి. మహేశ్వర రావుని, స్టేట్ జనరల్ ఇన్సూరెన్స్ అధికారి డి.రామ్ సుధాకర్ ని,. రామచంద్ర రావుని, మహిళా ఎస్.ఐ. మల్లీశ్వరిని మరియు కలెక్టర్ కార్యాలయ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని అభినందించారు.ఈ క్రమంలో బాధిత కుటుంబాల వారు మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఈ విధంగా నష్టపరిహారం అందించి ఆదుకున్న పోలీస్ కమీషనర్ కి, కలెక్టర్ కి, మరియు ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు.తోపాటు,.లు కె.జి.వి. సరిత ., కృష్ణ మూర్తి నాయుడు జి. గుణ్ణం రామకృష్ణ, డిప్యూటి కలెక్టర్ మహేశ్వర రావు, స్టేట్ జనరల్ ఇన్సూరెన్స్ అధికారి డి.రామ్ సుధాకర్,. రామచంద్ర రావు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు బాధిత కుటుంబాల వారు పాల్గొన్నారు.